# రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ రాష్ట్రపతి భారత్ అధికార పర్యటన

ఫిబ్రవరి 9, 2015

భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఆహ్వానము మేరకు, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ రాష్ట్రపతి హిస్ ఎక్సెలెంసి, డా. టోనీ తాన్ కేంగ్ యామ్ తన సతీమణి శ్రీమతి మేరి తాన్ తో కలిసి ఫిబ్రవరి 8-11, 2015 లలో భారత్ కు అధికార పర్యటన పై వచ్చారు. ఆయన డెలిగేషన్ లో ప్రధాన మంత్రి కార్యాలయము నుండి ఓ మంత్రి, పర్యావరణ, నీటి పారుదల మరియు విదేశాంగ శాఖ రెండవ మంత్రి డా. గ్రేస్ ఫూ, సంస్కృతి, కమ్యూనిటి మరియు యువజన మరియు సమాచార ఇంకా సంచార శాఖ రెండవ మంత్రి శ్రీ లారెన్స్ వాంగ్, పార్లమెంట్ సభ్యులు మరియు ఉన్నతాధికారులు ఉన్నారు. భారత్ మరియు సింగపూర్ ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భముగా జరుగుతున్న వేడుకలకు ఆయన పర్యటన హైలైట్ గా నిలచింది.

ఏకీభవించిన భావాలు మరియు విలువలు మరియు ASEAN కు ఓ ప్రవేశ ద్వారముగా సింగపూర్ మన కొరకు వ్యవహరించిన తీరుపై నిలిచిన భారత్-సింగపూర్ సంబంధాలు బలమైనవి మరియు విస్తరిస్తున్నవి. గట్టి రాజకీయ అవగాహన, చిక్కటి రక్షణ మరియు భద్రత సహకారము, ఎకనామిక్ ఎంగేజిమెంట్ లో పెరుగుతున్న సమాన దృక్పథం, సామాజిక మరియు సాంస్కృతిక బంధాలు మరియు ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక వేదికలలో ఒకటైన ఆసక్తులు వంటి అంశాలు ఈ బంధం లో కలిసివున్నాయి.

హిస్ ఎక్సెలెంసి రాష్ట్రపతి తాన్ కు రాష్ట్రపతి భవన్ లో లాంఛన పూర్వక స్వాగతం ఇవ్వబడింది, ఆ తరువాత వారు రాజ్ ఘాట్ లో పుష్పగుచ్చాలు ఉంచారు.

హిస్ ఎక్సెలెంసి రాష్ట్రపతి తాన్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి తో మరియు విదేశాంగ శాఖ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక బంధాలను ఉధృతం చేసేందుకు మరియు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై ఇరువురి సహకారాన్ని మరింత బలోపేతం చేసి మన భాగస్వామ్యమును ఉన్నత స్థాయి కు తీసుకు వెళ్ళేందుకు వారు విస్తృత చర్చలు జరిపారు. మన అభివృద్ధి ప్రక్రియ కు దోహదపడే కొత్త ఫోకస్ ఏరియాలు కూడా ఈ చర్చల్లో చోటు చేసుకున్నాయి. వీటిలో స్మార్ట్ సిటిలను అభివృద్ధి చేయుట మరియు నగరాల పునరుద్ధరణ , స్కిల్ డెవలప్మెంట్ ఉద్ధరణ, కనెక్టివిటీ ని వేగవంతము చేసే చర్యలు, కోస్తా ప్రాంతాలు మరియు పోర్ట్ అభివృద్ధి, భారత్ లోని నార్త్ ఈస్ట్ తో సంబంధాలను బలపరచుట, భారత్ లో మొదలు పెట్టబడిన కొత్త అభివృద్ధి చర్యలకై పెట్టుబడులు పెంచుట మరియు భారత్ తో రాకపోకలు పెంచుట వంటివి వున్నాయి. సైన్స్ & టెక్నాలజి లో, అంతరిక్షం మరియు ఇతర రంగాలలో ఉత్పాదకతను మరియు

సామర్ధ్యాన్ని పెంచుటకై పరస్పర అనుభవాలను పంచుకోవాలని మరియు తీవ్రవాదమును పోరాడటములో సహకారాన్ని విస్తృతం చేయాలని వారు అంగీకరించారు. రెండు దేశాల మధ్య వున్న ప్రత్యేక మరియు విశేషమైన బంధానికి ప్రతీక అయిన పరస్పర నమ్మకము, అవగాహన మరియు సహకారాన్ని ఈ చర్చలు ప్రతిబింబించాయి.

హిస్ ఎక్సెలెంసి రాష్ట్రపతి తాన్ రేపు భారత్ లో సింగపూర్ ఫెస్టివల్ ను ఆరంభిస్తారు, "సింగపూర్ మరియు భారత్ : పంచుకున్న భవిష్యత్తు వైపు" అనే పుస్తకాన్ని విడుదల చేస్తారు, నేషనల్ మ్యూజియం లో పెరణకన్ ఎక్సిబిషన్ ను మొదలుపెడతారు మరియు "ఫ్లేవర్స్ ఆఫ్ సింగపూర్" అన్న ఫుడ్ ఫెస్టివల్ కు అతిధ్యం వహిస్తారు. మన సంస్కృతిని, ఆవిష్కరణలను, యువతను మరియు రాష్ట్రాలను ప్రదర్శించేందుకు సంవత్సరం పాటు సాగే ఫెస్టివల్ ఆఫ్ ఇండియా సింగపూర్ లో ఆగష్టు 2014 నుండి కొనసాగుతున్నది.

సింగపూర్ రాష్ట్రపతి యొక్క అధికార పర్యటన మన సంప్రదాయ రాకపోకలను బలపరించింది మరియు రెండు దేశాల మధ్య వున్న అత్యుత్తమమైన ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేసింది.

న్యూ ఢిల్లీ

ఫిబ్రవరి 9, 2015